జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబాబాద్
మంగళవారం 14-4-2026 పేజీలు : 5

మహబూబాబాద్, ఏప్రిల్ 13

వానాకాలం సీజన్‌లో సన్నరకం వరి ధాన్యం సాగు చేయాలని అధికారులు, మిల్లర్లు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. కొంత కాలంగా ఎఫ్‌సీఐ (ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) సీఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) సేకరణలో సన్న బియ్యానికి ప్రాధాన్యత ఇస్తోంది. దీంతో జిల్లాలోని మిల్లుల్లో దొడ్డు రకం బియ్యం నిల్వలు పేరుకుపోయాయి. వచ్చే వానాకాలం సీజన్‌లోనైనా వంద శాతం సన్నరకం వరి ధాన్యం పండించేలా రైతులను ప్రోత్సహించేందుకు ముందస్తుగా నడుం బిగించారు. జిల్లా బాయిల్డ్ రైస్ ఇండస్ట్రీస్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్న రకాల సాగు ప్రాధాన్యతపై రైతులకు వివరిస్తూ ప్రచారం చేస్తున్నారు. జిల్లాలో పలు రైస్ మిల్లులలో ధాన్యం నిల్వలు పేరుకుపోయాయి. జిల్లాలోని రైస్‌మిల్లుల్లో మూడు సీజన్‌లకు చెందిన సుమారు 5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వలు, సీఎంఆర్ బియ్యం నిల్వలున్నాయి. దీనికి తోడు రానున్న వారం, పది రోజుల్లో ప్రారంభం కానున్న 2025-26 యాసంగి ధాన్యం సేకరణలో మిల్లర్లు భాగస్వామ్యం కావాల్సి ఉంది.



# 'సన్న రకం' ముద్దు

## విస్సంపల్లిలో జ్యోతిబాపూలే అంబేద్కర్‌ల విగ్రహావిష్కరణ

**పాల్గొన్న జస్టిస్ చంద్రకుమార్, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ భరత్ భూషణ్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్**



మహబూబాబాద్ ఏప్రిల్ 13 ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి

ప్రతి ఒక్కరూ జ్యోతిబాపూలే అంబేద్కర్ల ఆశయ సాధన కోసం ప్రతి ఇల్లు నుండి మా వంతు కృషి అంటూ ఇచ్చి విగ్రహాల ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని జస్టిస్ చంద్రకుమార్ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ భరత్ భూషణ్ ఎమ్మెల్యే రామచంద్ర నాయక్ లు అన్నారు సోమవారం మహబూబాబాద్ జిల్లాలోని చిన్న గూడూరు మండలం ఇసంపల్లి గ్రామంలో జ్యోతిబాపూలే అంబేడ్కర్ల విగ్రహాల ఆవిష్కరణకు అధ్యక్షత వహించిన మక్క అంజన్న గౌడ్ గ్రామం లోని యువత సన్మార్గంలో వెళ్లేందుకు ప్రతి ఒక్కరు చదువు పట్ల ఆసక్తి చూపిదంలో ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదురైతే గ్రామం నుండి ఉన్నత శిఖరాలకు ఎదిగిన వారందరం మన గ్రామం భారతదేశంలోనే కాదు ప్రపంచంలో మన ఊరు వారు ఉండాలని లక్ష్యంతో పనిచేస్తున్నామని డి ఈ కంచన పెల్లి ఉపేందర్ తెలిపారు.

మిగతా 7లో...

## మొక్కజొన్న పంట నష్టంపై వ్యవసాయ అధికారుల పరిశీలన



బయ్యారం,,ఏప్రిల్ 13. ప్రజా జ్యోతిః

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కాచనపల్లి గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా సంభవించిన అగ్ని ప్రమాదంలో మొక్కజొన్న పంట దగ్ధమైన ఘటనపై మండల వ్యవసాయ అధికారి కే. రాజు ఆధ్వర్యంలో అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఈ పర్యటనలో గ్రామ సర్పంచ్ యాల రేవతి, వ్యవసాయ విస్తరణ అధికారి అఖిల్,గ్రామ రైతులు పాల్గొన్నారు. ఘటన స్థలాన్ని పరిశీలించిన అధికారులు,అగ్ని ప్రమాదం వల్ల సుమారు 6 ఎకరాల మేరకు మొక్కజొన్న పంట నష్టపోయినట్లు గుర్తించారు.ఈ ప్రమాదంలో పాయం శేఖర్,ముడిగ వజ్జయ్య,భూతం వెంకన్న,పాయం సారయ్య,కిన్నెర ఆదెమ్మ,వేప శ్రీను లకు చెందిన మొక్కజొన్న పంట దగ్ధమయ్యాయి.

మిగతా 7లో...

## పోలీసుల అవగాహన కార్యక్రమం

**చెడు అలవాట్లకు యువత దూరంగా ఉండాలి**





**డోర్నకల్ ఏప్రిల్ 13 ప్రజా జ్యోతి:-**డోర్నకల్ మండలం జోగ్యతండా గ్రామపంచాయతీలో సోమవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. జిల్లా పోలీస్ అధికారి ఆదేశాల మేరకు డోర్నకల్ పోలీస్ విభాగం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. డోర్నకల్ సీఐ చంద్రమౌళి, ఎస్సైలు వంశీధర్, ఖాదర్ బాషా, హెడ్ కానిస్టేబుళ్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గ్రామ ప్రజలు మద్యం సేవించి వాహనాలు నడపడం, గుడుంబా, గుట్కా, గంజాయి వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రత్యేకంగా యువత చెడు అలవాట్లకు లోనవకుండా విద్యపై దృష్టి పెట్టి మంచి ప్రతిభ కనబరచాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామంలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు కఠిన నిబంధనలు అమలు చేయాలని నిర్ణయించారు. గ్రామంలో బైక్ నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ లేని వాహనదారులకు గ్రామంలో ప్రవేశం ఉండదని స్పష్టం చేశారు. నిబంధనల అమలును పర్యవేక్షించేందుకు ఇద్దరు పోలీసులు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ డాక్టర్ చందావత్ రమేష్ నాయక్, గ్రామ కార్యదర్శి ప్రశాంతి, ఉప సర్పంచ్ సూర్య, వార్డు సభ్యులు, ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజలు, యువకులు, మహిళలు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## మన ప్రాణాలు, మన చేతుల్లోనే

**రోడ్డు భద్రత నియమాలు పాటి స్తే,ప్రాణాలు సేఫ్,**

**ఎస్సై చిర్ర రమేష్ బాబు.**





**నెల్లికుదురు,ఏప్రిల్ 13,(ప్రజా జ్యోతి):** రోడ్డు భద్రత నియమాలు పాటిస్తే మన ప్రాణాలు మన చేతుల్లోనే ఉంటాయని ఎస్సై చిర్ర రమేష్ బాబు అన్నారు. సోమవారం ప్రజా పాలన - ప్రగతి ప్రణాళి కలో బాగంగా నెల్లికు దురు పోలీస్ వారి ఆధ్వర్యంలో నిర్వహిం చిన "ఎర్రివ్ సేఫ్, అలివే సేఫ్ "కార్యక్ర మం ఘనంగా నిర్వ హించారు.మండలంలోని 31 గ్రామపం చాయితీ సర్పంచ్ ల ఆధ్వర్యంలో నిర్వహిం చిగా. ఆలేరు. రత్తి రామ్ తండా, పార్వత మ్మ గూడెం గ్రామాలలో జరిగిన ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా స్థాని క ఎస్సై చిర్ర రమేష్ బాబు హాజరై మాట్లాడుతూ, రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ట్రాఫిక్ నియ మాలను తప్పనిసరిగా పాటించ డం ద్వారా ప్రమాదా లను తగ్గించ వచ్చన్నా రు. హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం, వేగ పరిమి తులు పాటించడం చాలా అవసర మన్నా రు."ఎర్రివ్ సేఫ్, అలివే సేఫ్ "అనే నినాదంతో ప్రజల్లో రోడ్డు భద్రతపై చైతన్యం పెంచాలని, మద్యం సేవించి వాహనం నడపడం, ఓవర్ స్పీడ్ వంటి ప్రమాదకర చర్యలను పూర్తిగా నివారించాలని సూచించారు. ఈ అవగాహన సదస్సు లో ఆయా గ్రామ సర్పంచ్ల ఆధ్వ ర్యంలో రోడ్డు భద్రత కమిటీ లను వేయడం జరిగిందన్నారు.రోడ్డు భద్రత పై గ్రామస్తులచే ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు వార్డ్ మెంబర్స్ గ్రామస్తులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొ న్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఉద్యమ నాయకుడికి మాతృవియోగం

**.కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**



**కొత్తగూడ , ఏప్రిల్ 13 ప్రజాజ్యోతి :** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం పోగుళ్లపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ బిఆర్ఎస్ (టిఆర్ఎస్) ఉద్యమ నాయకుడు ఉల్లెంగుల బాలకొమురు కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. బాల కొమురు మాతృమూర్తి ఇటీవల అనారోగ్యంతో కన్నుమూశారు. ఈ విషయం కొత్తగూడ మండల అధ్యక్షులు కొమ్మానబోయిన వేణు ద్వారా తెలుసుకున్న నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి సోమవారం పోగుళ్లపల్లి గ్రామానికి విచ్చేసి బాల కొమురు కుటుంబాన్ని పరామర్శించారు. వారి మాతృమూర్తి ఫోటోకు పూలదండ వేసి నివాళులు అర్పించారు. అనంతరం శోకతప్త హృదయంతో ఉన్న బాల కొమురును మరియు వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. "ఉద్యమ కాలం నుండి పార్టీ కోసం కష్టపడుతున్న నాయకుడికి మాతృవియోగం కలగడం బాధాకరమని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని" అలాగే వారి కుటుంబం మనో ధైర్యంతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిఆర్ఎస్ కుటుంబాలకు ఎలాంటి ఆపద వచ్చిన నేను మీ వెంట ఉంటానని అలాగే బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు మీకు తోడుంటాదని భరోసా ఇచ్చి మనో ధైర్యాన్ని కల్పించారు.?ఈకార్యక్రమంలో పెద్ది సుదర్శన్ రెడ్డి వెంట మండల పార్టీ అధ్యక్షులు వేణు ,మండల అధికార ప్రతినిధి బానోతు నెహ్రూ, ఆవుల రమేష్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు మల్లయ్య, సదయ్య, నాగేశ్వరావు రావు, వెంకన్న, ఉత్తరయ్య మాజీ ప్రజా ప్రతినిధులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బాలకొమూరు మాతృమూర్తి మృతి పట్ల గ్రామస్తులు సైతం విచారం వ్యక్తం చేశారు.



# రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

**ప్రతి ఒక్కరూ సురక్షితంగా తమ గమ్యాన్ని చేరుకోవడమే 'అరైవ్ అలైవ్ '**

**మున్సిపల్ చైర్ పర్సన్ బానోత్ సునీత వెంకన్న**

**కేసముద్రం ,ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి):** రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలని కేసముద్రం మున్సిపల్ చైర్ పర్సన్ బానోత్ సునీత వెంకన్న అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం నాడు మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన అరైవ్ - అలైవ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ బానోత్ సునీత వెంకన్న మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సురక్షితంగా తమ గమ్యాన్ని చేరుకోవడమే అరైవ్ లైవ్ ప్రధాన ఉద్దేశం అని ఇంటి నుండి బయలుదేరిన వ్యక్తి క్షేమంగా తిరిగి రావడం ముఖ్యమని, అతివేగం, మొబైల్ వాడకం, మద్యపానం సేవించి వాహనం నడపడం వంటి పనులకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. ప్రజలందరూ ప్రాణాలకు సంబంధించిన బాధ్యత హెల్మెట్ కారులో సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్త పడాలని రోడ్డు భద్రత కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదు ప్రతి ఒక్కరి బాధ్యత అని వేగం కన్నా ప్రాణం మిన్న అనే సందేశాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో



కేసముద్రం సీఐ సత్యనారాయణ, వైస్ చైర్ పర్సన్ డాక్టర్ అల్లం రమా నాగేశ్వరరావు, జిల్లా ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ రావుల మురళి, మున్సిపల్ కమిషనర్ టి. శ్రీనివాస్, ఎస్సై నరేష్, వార్డు కౌన్సిలర్లు ధరావత్ కిషోర్, దూడపాక కృష్ణ ,పాయిరాల శరత్ యాదవ్, కనుకుల సుభద్ర ,వేముల భారతి, మేకల శారద, ఆగే రాము, తరాల వీరేష్ , బానోత్ అరుణ ,బానోత్ విజయ వల్లందాస్ ఉమా, అధికారులు వార్డు ఆఫీసర్లు మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## ములకలపల్లిలో రోడ్డు భద్రతకు కొత్త అడుగు -- కమిటీ ఏర్పాటు



**డోర్నకల్ ఏప్రిల్ 13 ప్రజా జ్యోతి:-** రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు, ప్రజల్లో ట్రాఫిక్ నియమాలపై చైతన్యం కల్పించేందుకు డోర్నకల్ మండలం ములకలపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం రోడ్డు భద్రత వారోత్సవాల భాగంగా ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం సర్పంచ్ డి.ఎస్ కళావతి,జగదీష్ నాయక్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి, భద్రతపై దృష్టి సారిస్తూ కమిటీ సభ్యులుగా బొజ్జ పాండ్రయ్య, నంజల సురేందర్, జిక్కుల రాంబాబు, రిటైర్డ్ హెచ్ఎం హరిచంద్రయ్యలను ఎన్నుకున్నారు. కమిటీ గ్రామంలో రోడ్డు భద్రత చర్యలను పర్యవేక్షిస్తూ ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించనుంది. ఈ సమావేశంలో ఉప సర్పంచ్ రావుల మౌనిక రామకృష్ణ, వార్డు సభ్యులు తేజావత్ లచ్చా, గూగులోతు ఉపేందర్, తోట వీరయ్య, ఇట్టి మల్ల బిక్షం, ఇంజం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. అలాగే గ్రామ పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు, ఆశ వర్కర్లు, పోలీసులు మరియు గ్రామ పెద్దలు డి.ఎస్ బిక్న నాయక్, భూక్యా బాపుచంద్, డి.ఎస్ లక్ష్మణ్, శోభన్ బాబు, భూక్యా సుధర్ సింగ్, బండ్ల వెంకన్నలు హాజరయ్యారు. గ్రామంలో రోడ్డు ప్రమాదాలు తగ్గించే దిశగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని, ప్రజల సహకారం ఎంతో అవసరమని నిర్వాహకులు పేర్కొన్నారు.

# కురవి మార్పుకు 'శబరీష్' పిలుపు

**జాయి రహిత గ్రామమే లక్ష్యం-జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్.**

**హెల్మెట్ ధారణలో ఆదర్శంగా నిలవాలి-యూనిఫాం లేని పోలీసులుగా మారదాం**




**కురవి,(ప్రజా జ్యోతి),ఏప్రిల్ 13 :**
కురవిగ్రామాన్నిఒకమోడల్‌విలేజ్‌గాతీర్చిదిద్దుకుంటామని,చట్టరక్షణలో పోలీసులకు వెన్నుదన్నుగా నిలుస్తామని కురవి గ్రామస్థులు ఏకగ్రీవంగా తీర్మానించారు. సోమవారం కురవిలో గ్రామ పంచాయతీ సర్పంచ్ లక్ష్మి రాజునాయక్ అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ పాల్గొని ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా గ్రామంలో సామాజిక మార్పు కోసం ఆయన ఇచ్చిన పిలుపుకు అన్ని వర్గాల నుంచి విశేష స్పందన లభించింది.ద్విచక్ర వాహనంపై బయటకు వస్తే తలపై హెల్మెట్ ఉండాల్సిందేనని,కురవి ని 100 శాతం హెల్మెట్ ధరించే గ్రామంగా తీర్చిదిద్దుతామని స్థానిక ప్రజాప్రతినిధులు ఎస్పీకి మాట ఇచ్చారు.ఇందుకు సంబంధించి ప్రత్యేక కార్యాచరణతో ప్రజలను చైతన్యం చేస్తామని హామీ ఇచ్చారు.సభలో ఎస్పీ శబరీష్ మాట్లాడుతూ.. "ప్రతి ఒక్కరూ యూనిఫాం లేని పోలీస్‌గా మారాలి. తప్పు జరిగితే సరిదిద్దే బాధ్యతను పౌరులే తీసుకోవాలి.మీకోసం మేము పనిచేస్తున్నాం..,మీ రక్షణ కోసం మీరు మాతో కలిసి అడుగులు వేయండి"అని కోరారు.గంజాయి విక్రయాలు లేదా వినియోగంపై సమాచారం అందించి గ్రామాన్ని వ్యసన రహితంగా మార్చాలని పిలుపునిచ్చారు.భద్రతను పటిష్టం చేసేందుకు గ్రామం మొత్తం సిసి కెమెరాల నిఘాలోకి తీసుకురావాలని సూచించారు.కురవి ప్రజల ఉత్సాహాన్ని చూసి హర్షం వ్యక్తం చేసిన ఎస్పీ.. "మీలో వచ్చిన ఈ మార్పు జిల్లాలోని మరెన్నో గ్రామాలకు ఆదర్శంగా నిలవాలి.అభివృద్ధిని చూసేందుకు నేను మళ్ళీ మళ్ళీ వస్తాను" అని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ తిరుపతి రావు,సిఐ అంజలి,కురవి ఎస్సై గండ్రాతి సతీష్,గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్, వార్డు సభ్యులు,స్థానిక నాయకులు,యువత,పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.




# "అఖిల" ఉన్నత చదువులకు అండగా ఉంటాం

**శ్రీ రామగిరి సర్పంచ్ మాధరి ప్రశాంత్.**



**నెల్లికుదురు, ఏప్రిల్ 13,(ప్రజా జ్యోతి)::**
ఇంటర్ ఫలితాలో మండల్ టాపర్ గా నిలిచిన గంగి శెట్టి అఖిల ఉన్నత చదులకు తమ వంతు సహాయ సహకారాలు ఎళ్లవేళ్ళల ఉంటాయాన్ని సర్పంచ్ మాదరి ప్రశాంత్ అన్నారు.సోమవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో మండ ల టాపర్ అఖిల ను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సర్పంచ్ ప్రశాంత్ మాట్లాడుతూ. గ్రామ కీర్తి ప్రతిష్టలు నిలిపిన అఖిలకు అభినందనలు తెలియ జేస్తూ. గ్రామపం చాయ తీ తరపున వ్యక్తిగ తంగా తోడ్పడు తామ ని, భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివలని ఆకాం క్షించారు.ఈ కార్యక్ర మంలో ఉప సర్పంచ్ రామగిరి సుమన్. పంచాయతీ కార్యదర్శి నరేష్, గ్రామస్తులు చీమకుర్తి శ్రీనివాస్. ఆవుల వెంకన్న, మద్దెల సమ్మయ్య, కారోబార్ రామగిరి ఉప్పలయ్య అంగ న్వాడి కార్యకర్తలు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి వేడుకల సందర్భంగా విగ్రహ శుద్ధి

**-దీపారాధన చేసిన బిజెపి శ్రేణులు**




**కేసముద్రం, ఏప్రిల్ 14(ప్రజాజ్యోతి):**
భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని కేసముద్రం మండల భారతీయ జనతా పార్టీ (బిజెపి) అధ్యక్షులు ఉప్పునుతల రమేష్ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం ఘనంగా నివాళు లర్పించారు. బిజెపి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు నీటితో శుద్ధి చేసి, పూలమాలలతో అలంకరించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన దీపాంజలి కార్యక్రమంలో విగ్రహం వద్ద కొవ్వొత్తులు మరియు దీపాలు వెలిగించి బాబాసాహెబ్‌కు ఘన నివాళు లర్పించారు. ఈ కార్యక్ర మంలో,జిల్లా ఉపాధ్యక్షుడు పొదిల నరసింహారెడ్డి ,, మండల నాయకులు లెంకలపెల్లి శ్రీనివాస్ , వెలిశాల్ సవీన్ సింగంశెట్టి మధుకర్ , బెజ్జం సురేష్ మండల బీజేపీ ముఖ్య నాయకులు, శక్తి కేంద్రాల ఇంచార్జ్ లు, మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.




# ఆవిష్కరణకు నోచుకోని

**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం**



**మరిపెడ,ఏప్రిల్13(ప్రజాజ్యోతి)** :భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని నెలకొల్పి నాలుగు సంవత్సరాలు అవుతున్న నేటికీ మూసుకు తొలగకపోవడంపై పట్టణ ప్రజలు మండిపడుతున్నారు.నేడు బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు దేశవ్యాప్తంగా జరుగుతుండగా ఆయనకు ముసుకు తొలగకపోవడంతో పలువురు పట్టణ ప్రజలు అసంతృప్తిని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పూర్వ బ్యాంక్ మేనేజర్ దామోదర్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో మండల అంబేద్కర్ యువజన సంఘం విగ్రహాన్ని నెలకొల్పి ఆవిష్కరించలేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.దాతలు లక్షలాది రూపాయలు విగ్రహ ఏర్పాటుకు విరాళాలు ఇచ్చి సహకరించిన నిర్వహణ కర్తలు పూర్తిస్థాయిలో పని చేయకపోవడంతో అర్ధాంతరంగా విగ్రహావిష్కరణ నిలిచిపోయింది. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి విగ్రహ ఆవిష్కరణ పై తగు చర్యలు తీసుకొని ప్రభుత్వపరంగా ఆవిష్కరించాలని పలువురు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రం తనిఖీ

**-మండల వ్యవసాయ అధికారి కే.రాజు**



**బయ్యారం,,ఏప్రిల్ 13. ప్రజా జ్యోతిః**
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోని మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మండల వ్యవసాయ అధికారి కే. రాజు సోమవారం సందర్శించారు.ఈ సందర్భంగా రైతులకు తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరపై అవగాహన కల్పించారు.రైతులు తమ పంటను మధ్యవర్తులకు అమ్మకుండా నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని,మధ్యవర్తులకు ఎట్టి పరిస్థితుల్లోనూ సహకరించవద్దని సూచించారు.ఈ సందర్భంగా అగ్రి-ఎంఎస్ పి పోర్టల్‌లో రైతు నమోదు ప్రక్రియపై ఒక రైతుతో ప్రత్యక్ష ప్రదర్శన చేశారు. నమోదు విధానం,అవసరమైన వివరాలు,ప్రక్రియపై రైతులకు స్పష్టమైన అవగాహన కల్పించారు. బయ్యారం సొసైటీలో నిర్వహిస్తున్న అన్ని రిజిస్టర్లను పరిశీలించారు. కొనుగోలు కేంద్రంలో పనిచేస్తున్న సిబ్బందితో బయోమెట్రిక్ ధృవీకరణ విధానం గురించి చర్చించారు.రైతుల బయోమెట్రిక్ వివరాలు అగ్రి పోర్టల్‌లో తప్పనిసరిగా నమోదు చేయబడతాయని,ప్రతి రైతుకు రెండు దఫాలుగా ధృవీకరణ జరుగుతుందని తెలిపారు.మొదటిది నమోదు సమయంలో,రెండవది పంట లోడ్ చేసేముందు నిర్వహించబడుతుందని స్పష్టం చేశారు.ఇప్పటి వరకు బయ్యారం మండలంలోని మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలలో మొత్తం 10,451 క్వింటాళ్లు 150 మంది రైతులకు సంబంధించిన మొక్కజొన్న కొనుగోళ్లు జరిపినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతులు,వ్యవసాయ విస్తరణ అధికారులు సొసైటీ సీఈఓ,కొనుగోలు కేంద్ర ఇన్‌చార్జ్‌లు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుభద్రతా నియమాలు పాటించాలి

**మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్**


తొర్రూరు, ఏప్రిల్ 13 ( ప్రజా జ్యోతి ): రోడ్డు భద్రత నియమాలను ప్రతి ఒక్కరు పాటించాలని తొర్రూరు మున్సిపల్ చైర్మన్ తూనమ్ శ్రావణ్ కుమార్ అన్నారు.ప్రజా పాలన-- ప్రగతి ప్రణాళికలో భాగంగాపోలీసు శాఖ ఆధ్వర్యంలో సోమవారం డివిజన్ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో అరైవ్ సేఫ్--అలైవ్ సేఫ్ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ఎస్సై జి ఉపేందర్ రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు బాధ్యతయూతంగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, హెల్మెట్ ధరించాలని కోరారు. హెల్మెట్ ధరించకపోవడం వల్ల అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు.ట్రాఫిక్ నిబంధనలు పక్కాగా పాటించాలని, అధిక దూరం ప్రయాణించినప్పుడు విశ్రాంతి తీసుకోవాలని కోరారు.రోడ్డు పైకి వచ్చే ప్రతి వాహనానికి అన్ని పత్రాలు ఉండాలని, లేకుంటే చట్ట



ప్రకారం చర్యలు తప్పవన్నారు. చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని, లైసెన్సు లేకుండా వాహనం నడిపితే శిక్ష తప్పదన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వక్కల శ్యాంసుందర్, కౌన్సిలర్లు, స్థానికులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డా. బి.ఆర్. అంబేద్కర్ ముందస్తు జయంతి వేడుకలు

కేసముద్రం,ఏప్రిల్ 13(ప్రజాజ్యోతి): కేసముద్రం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భారత రాజ్యాంగ శిల్పి డా. బి.ఆర్. అంబేద్కర్ గారి ముందస్తు జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. డి. రాజు ఆదేశానుసారం నిర్వహించబడింది. మొదటగా డా. బి ఆర్ అంబేద్కర్ గారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. అనంతరం సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో



ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ సి. హెచ్. మైసయ్య ప్రధాన అతిథిగా ప్రసంగిస్తూ, డా. బి ఆర్ అంబేద్కర్ గారి జీవిత విశేషాలు, ఆయన సమాజానికి అందించిన సేవలు, సమానత్వం, సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం గురించి వివరించారు. విద్యార్థులు ఆయన బాటలో నడిచి సమాజాభివృద్ధికి కృషి చేయాలని ' పిలుపునిచ్చారు.అలాగే ఇతర అధ్యాపకులు కూడా ప్రసంగిస్తూ, అంబేద్కర్ ఆలోచనలను నేటి యువత అవగాహన చేసుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. విద్యార్థులు దేశ భవిష్యత్తు కావడంతో, వారు సమాజానికి ఉపయోగపడే విధంగా తమను తీర్చిదిద్దుకోవాలని సూచించారు.ఈ వేడుకల్లో కళాశాల అధ్యాపకులు, గడిగెల రాజు, అలువాల యాదగిరి , సోమ ప్రవీణ్, మహమ్మద్ మున్ని, డా. జి. రమేష్, ఎస్. రవి, బి. మంజుల, కె. రమాదేవి, షేక్ సలీం , అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ పదవి దక్కెది ఏ సామాజిక వర్గానికి

**ఎన్ ఎస్ యు ఐ, ఇండియన్ యూత్ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి చరణ్**

కేసముద్రం, ఏప్రిల్ 13(ప్రజాజ్యోతి): మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ పదవి దక్కెది ఏ సామాజిక వర్గానికి అని ఎన్ ఎస్ యు ఐ, ఇండియన్ యూత్ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి చరణ్ అన్నారు. సోమవారం నాడు పత్రికా ప్రకటన విడుదల చేసి ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ పదవి గత రెండున్నర సంవత్సరాలుగా ఖాళీగా ఉండటం తీవ్ర ఆందోళన కలిగించే విషయం ప్రజల విద్యా అభివృద్ధికి కీలకమైన ఈ పదవిని వెంటనే భర్తీ చేయాలని జిల్లా ప్రజలు, విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నప్పటికీ ప్రస్తుతం ఈ నియామకంపై ఓసీ,బీసీ వర్గాల మధ్య పోటీ ఉన్న నేపథ్యంలో,సామాజిక న్యాయం



పదవికి అర్హుడిగా నిలుస్తున్నారు. ఆయన 2011 నుండి ఎన్ ఎస్ యు ఐ లో పలు బాధ్యతలు నిర్వహిస్తూ, విద్యార్థి హక్కుల కోసం పోరాటం చేశారు.గత ప్రభుత్వ హయాంలో అనేక కేసులు ఎదుర్కొంటూ,తన ఉద్యమాన్ని కొనసాగించారు. అదేవిధంగా,హైదరాబాద్ మరియు న్యూ ఢిల్లీ లో జరిగిన పలు నిరసన కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు.ప్రస్తుతం ఆయన ఇండియన్ యూత్ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా సేవలందిస్తున్నారు. యువత మరియు సమాన అవకాశాల పరిరక్షణ దృష్ట్యా ప్రభుత్వం బీసీ వర్గానికి ప్రాధాన్యత ఇవ్వాలనే డిమాండ్ బలంగా వినిపిస్తోంది. బీసీ వర్గాలు సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడి ఉన్నందున, ఇలాంటి నామినేటెడ్ పదవుల ద్వారా వారికి న్యాయం చేయాల్సిన అవసరం ఉందన్నారు.ఈ సందర్భంలో, బీసీ వర్గానికి చెందిన ఎన్ ఎస్ యు ఐ, ఇండియన్ యూత్ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి చరణ్ ఒక యువ నాయకుడు ఈ సమస్యలపై ఆయనకు ఉన్న అవగాహన అనుభవం సామాజిక సేవ దృక్పథం దృష్ట్యా ఈ పదవికి సరైన అభ్యర్థిగా పరిగణించవచ్చని మహబూబాబాద్ జిల్లా ప్రజల ఆకాంక్షను గౌరవిస్తూ గ్రంథాలయ చైర్మన్ నియామకాన్ని తక్షణమే పూర్తిచేసి బీసీ వర్గానికి ప్రాధాన్యత ఇస్తూ మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ నియామకం చేయాలని జిల్లా వ్యాప్తంగా ఉన్న బీసీ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# విజయీభవ రామ్ చరణ్

తొర్రూరు,ఏప్రిల్13(ప్రజాజ్యోతి)

స్వీయక్రమశిక్షణ,నిరంతరపఠనం,సమయస్ఫూర్తి,నైపుణ్యాభివృద్ధి,అన్వేష



ణ ఏకాగ్రత,పట్టుదల,కఠోరశ్రమ ఎంచుకున్న లక్ష్యం,చేరుకున్న గమ్యం! నీ ఎంపికలోని ముఖ్యాయుధాలు! ఓ..సమీకరణల బాండాగారం!

వ్యూహాత్మక అడుగుకిది రాయబారం! వెరసి..అనితర సాధ్యమైన సాధారణ విజయకేతనం! వ్యష్టి,సమిష్టి కృషికిది పట్టాభిషేకం! అంతర్లీన ప్రతిభాసామర్థ్యాధార ప్రామాణీయతకు సదా నిదర్శనం!

మాతాపితరుల ప్రోత్సాహ ప్రోద్బలాలు! గురితప్పని నీ గురువుల సద్బోధనాఫలితాలు! నేడు రాష్ట్ర రాజధానికి చేరిన నీ విద్యాపర్వం!

విశ్రాంతికిక ఇసుమంతైనా తావీయకుండా విరామమెరుగని నీ పోరు బాట సాక్షిగా.. ఇదే కదనోత్సాహం ఢిల్లీ పీఠం తాకాలి! విజయమాలలతో నీ మెడ అలంకరింపబడాలి! కన్నవారి,కన్నఊరు కలలు సాకారమవ్వాలి!! అనన్య సామాన్యమైనఈ విజయం వందలాది స్నేహితులకు పరమాదర్శం!!మహబూబాబాద్ జిల్లా, తొర్రూరు రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని సీనియర్ జర్నలిస్టు గడల శ్రీనివాస్ సోదరుడు, గడల అహల్య,గోవర్ధన్ కుమారుడైన చిరంజీవి రామ్ చరణ్ ఇంటర్ 2026 ఫలితాలలో బైపీసీ గ్రూపు నుండి రాష్ట్రస్థాయిలో నాలుగవ ర్యాంకు పొందిన సందర్భంగా అభినందిస్తూ రాసిన కవిత....అభినందనలతోపరాంకుశం రఘు నారాయణ , జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత.

# ప్రతి పేదవాడికి పక్కా ఇల్లు పక్కా

**డిసిసి అధ్యక్షురాలు డాక్టర్ భూక్యా ఉమా మురళి నాయక్.**

**బంజరలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ ప్రారంభం.**





నెల్లికుదురు, ఏప్రిల్ 13,(ప్రజా జ్యోతి ):ప్రజా ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి పక్క ఇల్లు పక్కాగా మంజూరి చేయడం జరుగు తుందని మానుకోట డిసిసి అధ్యక్షురాలు డాక్టర్ భూక్యా ఉమా మురళి నాయక్ అన్నారు. సోమవారం మండలంలోని బంజర గ్రామనికి చెందిన టువంటి లబ్ధిదారుడు ఆరాల సురేష్, సుజాత దంపతులకు చెందిన ఇందిరమ్మ ఇల్లు నూత న గృహప్రవేశ కార్యక్ర మం డి సి సి మాజీ అధ్యక్షులు జెన్నారెడ్డి జనార్ధన్ రెడ్డిలతో కలిసి ప్రారంభం చగా,అనంతరం జరిగిన కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్ మాట్లాడుతూ, పేదలకు గౌరవప్రదమైన పక్కా గృహాలను అందించ డం,ప్రతి కుటుంబానికి వారి స్వంత స్థలంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవడానికి 5 లక్షలు రూపాయలను ఇస్తున్నామన్నారు.పేద కుటుంబాలు, ముఖ్యంగా దళితులు, గిరిజనులు, వికలాం గులు, భూమిలేని నిరు పేదలకు విడతల వారికి కచ్చితంగా వారికి ఇల్లు ఇచ్చి ఈ యొక్క ప్రజా ప్రభుత్వం లో ప్రతి పేదవాడు ఇందిరమ్మ నిర్మించు కునే విధంగా కృషి చేస్తానన్నారు,మొదటి విడతలో ఇందిరమ్మ ఇల్లులు రాని ప్రతి ఒక్కరికి రెండో విడత లో కచ్చితంగా సమకూ చితమైన స్థానాన్ని కల్పించి వారి యొక్క ఇందిరమ్మ ఇల్లును కట్టుకునే వారి కలను నెరవేరుస్తామన్నారు. ఈ యొక్క కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎప్పుడు బడుగు బలహీన పేద వర్గాలకు అండదండగా ఉంటుం దన్నారు.ఈ కార్యక్రమం అనంతరం గ్రామ సర్పంచ్ మాలోత్ బాల కృష్ణ డిసిసి అధ్యక్షు రాలు ఉమా మురళి నాయక్, జిల్లా మాజీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డిని శాలువతోఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బంజర గ్రామ సర్పంచ్, మాలోత్ బాలకృ ష్ణ,హౌసింగ్ ఏ ఇ అనిల్,మండల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్,, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాయిని సత్యపాల్ రెడ్డి,గుగ్లోత్ బాలాజీ నాయక్ మద్ది రాజేష్,ఆకుతోట సతీష్, గంకిడి ఎల్లారెడ్డి బంజర గ్రామపార్టీ అధ్యక్షులు అనిల్ , ఉప సర్పంచ్ రామ నర్సయ్య,వార్డు మెంబర్లు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, అరా ల సుధాకర్,గాయపు అర్జున్ రెడ్డి,వీరభ ద్రం.వెంకన్న తదితరు లు పాల్గొన్నారు.

# ఇంటర్ రాష్ట్రస్థాయి 4 వ ర్యాంకర్ గడల రాంచరణ్ కు ఘనసన్మానం

**తొర్రూరు, ఏప్రిల్ 13 ( ప్రజా జ్యోతి :** తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు ఆదివారం ప్రకటించిన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్ష ఫలితాల్లో హనుమకొండలోని ప్రతిభ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం బైపిసి చదువుతున్న తొర్రూర్ కు చెందిన గడల రామ్ చరణ్ 1000 మార్కులకు గాను 993 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో నాలుగో ర్యాంకు దక్కించుకొని తన ప్రతిభను చాటుకున్నాడు. ఈ సందర్భంగా సోమవారం హనుమకొండలోని ప్రతిభ జూనియర్ కళాశాల క్యాంపస్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో కళాశాల డైరెక్టర్లు కే ఎల్ ఎన్ ఆచార్య, కేతిరెడ్డి సత్యనారాయణరెడ్డి, శ్రవణ్ రావు ,తిరుపతి తదితరులు ఇంటర్ ఫలితాల్లో బైపీసీ విభాగంలో 993 మార్కులతో రాష్ట్రస్థాయి నాలుగో ర్యాంకు సాధించిన గడల రామ్ చరణ్ శాలువా పూల బొకేతో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో కళాశాల డైరెక్టర్లు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించి తమ కళాశాల ప్రత్యేకతను మరోసారి విద్యా లోకానికి చాటిచెప్పిన గడల రామ్ చరణ్ ను ప్రత్యేకంగా అభినందించారు. రానున్న రోజుల్లో కూడా రామ్ చరణ్ ఇదేవిధంగా భవిష్యత్తులో రాణించి తను ఎంచుకున్న మార్గంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో సన్మానం పొందిన గడల



రామ్ చరణ్ మాట్లాడుతూ తమ కళాశాల అధ్యాపక బృందం కృషి అంకితభావంతో చేసిన విద్యాబోధన, కళాశాల యాజమాన్యం, తమ కుటుంబ సభ్యులు అందించిన ప్రోత్సాహం కారణంగానే ఇంటర్ ఫలితాలు రాణించి రాష్ట్రస్థాయిలో 4 ర్యాంకు సాధించినట్లు పేర్కొన్నాడు. సందర్భంగా ప్రతిభ కళాశాల అధ్యాపకులకు యాజమాన్యానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో ప్రతిభ జూనియర్ కళాశాల డైరెక్టర్లు కే ఎల్ ఎన్ ఆచార్య , కేతిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, శ్రావణ్ రావు, తిరుపతి, కళాశాల సిబ్బంది పలువురు విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సర్పంచ్ 30 హెల్మెట్లు సొంత ఖర్చులతో పంపిణీ

**-గ్రామాల్లో డ్రగ్స్ గంజాయి మహమ్మారి బారిన ఎవరు పడకూడదు**

**-ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలి-“సీసీ కెమెరాలు” ఏర్పాటు చేసుకోవాలి**



**కురవి,(ప్రజా జ్యోతి),ఏప్రిల్,13 :** మహబూబాబాద్ జిల్లా ఎస్పి శబరిష్ ఆదేశాలతో కురవి,సిరోలు ఉమ్మడి మండలం చింతపల్లి గ్రామపంచాయతీ గ్రామ సర్పంచ్ ధీరావత్ వీరన్న అధ్యక్షులు గ్రామసభ ఏర్పాటు చేసి అరైవ్ ఆలైవో ప్రోగ్రాం నిర్వహించిన సబ్ ఇన్స్పెక్టర్ గంద్ర సతీష్,సర్పంచ్ పాల్గొన్ని మాట్లాడుతూ...సర్పంచ్ ధీరావత్ వీరన్న ద్విచక్ర వాహనదారులు 30 హెల్మెట్లు తన సొంత ఖర్చులతో పంపిణీ చేశారని అన్నారు . ప్రధానంగా టు వీలర్ వాహనదారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి అహనాలు నడపాలని ముఖ్యంగా యువత రోడ్డు ప్రమాదాలకు గురి అవుతున్నారన్నారు.రోడ్డు ప్రమాదాలు నివారించాలి అంటే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని సూచించారు.అదేవిధంగా గ్రామాల్లో డ్రగ్స్ గంజాయి మహమ్మారి బారిన ఎవరు పడకూడదని గ్రామంలో ప్రధాన కూడలిలల్లో “సీసీ కెమెరాలు” ఏర్పాటు చేసుకోవాలని గ్రామం మొత్తం సిసి ఫుటేజ్ కవరేజ్ లోకి రావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ తేజావత్ బద్రు,గ్రామ పంచాయతీ కార్యదర్శి లెలిన్,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెర్రిపోతుల మహేష్,మహేష్ గౌడ్,మాజీ ఎంపిటిసి భూక్య చందులాల్ నాయక్,వార్డు మెంబర్స్ కొంపెల్లి సతీష్, మాదాల.సుజిత్,భూతం.సారమ్మ,భూక్య భీంసాగర్,గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుర్ర యాకయ్య,మైనార్టీ నాయకులు ఎస్.కె .జానీ మియా,అవును దొడ్డి శ్రీశైలం,గంధసిరి యాకయ్య,చిర్రా అశోక్,ఫీల్డ్ అసిస్టెంట్ నాగేశ్వరరావు,గ్రామ ప్రజలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.



# గుండెపుడి ముస్లింల సమస్యలపై కలెక్టర్‌కు వినతి



**మరిపెడ,ఏప్రిల్13(ప్రజాజ్యోతి):** మరిపెడ మండలం గుండెపుడి గ్రామానికి చెందిన ముస్లింలు తమ గ్రామంలో నెలకొన్న మౌలిక సదుపాయాల సమస్యలపై జిల్లా కలెక్టర్‌ను కలిసి సోమవారం వినతి పత్రం సమర్పించారు.ఖబ్రస్తాన్ సమాధుల స్థలం శుభ్రత,మసీదు అభివృద్ధి,తాగునీటి సౌకర్యాల కల్పన వంటి ముఖ్య సమస్యలను వారు వినతిలోప్రస్తావించారు.గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం,సర్వే నంబర్ 392/1లో ఖబ్రస్తాన్ కోసం కేటాయించిన భూమి ప్రస్తుతం చెట్లు,పొదలతో నిండిపోయి సమాధుల వద్దకు వెళ్లడం కష్టంగా మారిందని తెలిపారు. ఖబ్రస్తాన్‌కు సరైన రహదారి లేకపోవడంతో ముఖ్యంగా వృద్ధులు,మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు.ఈ సందర్భంగా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు. ఖబ్రస్తాన్‌లో పెరిగిన చెట్లు, పొదలను తొలగించి శుభ్రపరిచే పనులు చేపట్టాలని, సమాధుల ప్రాంతానికి వెళ్లేందుకు సరైన రహదారి ఏర్పాటు చేయాలని, తాగు నీటి సౌకర్యంకల్పించాలని,అలాగే ఖబ్రస్తాన్ చుట్టూ రక్షణ గోడ నిర్మించాలని విజ్ఞప్తి చేశారు.ముస్లింల సంబంధించిన ఈ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని గుండెపుడి ముస్లిం గ్రామస్తులు కోరారు.సమస్యల పరిష్కారంపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# అంగన్వాడీ కేంద్రాలకు ఫ్యాన్ లు,కుర్చీలు అందజేత

## సర్పంచ్ మాలోత్ రమేష్ నాయక్

**కురవి ,(ప్రజా జ్యోతి),ఏప్రిల్, 13 :** కురవి మండలంలోని ఎలుక చెట్ల తండా గ్రామపంచాయతీలో “పోషణ పక్షం''కార్యక్రమంలో భాగంగా ద గ్రామపంచాయతీ పరిధిలోని మేఘ్యు తండా, వంచ తండా,భద్రూ తండలలో




ఉన్న అంగన్వాడీ కేంద్రాలకు ఫ్యాన్ లు,కుర్చీలను సోమవారం సర్పంచ్ మాలోత్ రమేష్ నాయక్ అందజేశారు.అంగన్వాడీ కేంద్రాల్లో ఉన్న పిల్లలకు కుర్చీలు,బాలింతలు కూర్చోవడానికి కుర్చీలు,ప్రతి అంగన్వాడీ కేంద్రానికి ఒక ఫ్యాన్ గ్రామ పంచాయతీ తరపున అంగన్వాడీ కేంద్రాలకు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీడీపీఓ లక్ష్మీ,సూపర్ వైజర్ అనిత,వార్డు సభ్యులు నరేష్,కిషన్,శంకర్,కార్యదర్శి సురేష్,అంగన్వాడీ టీచర్ లు,ఆయాలు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాకుల జాతరలో భక్తుల భద్రతకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**మరిపెడ,ఏప్రిల్13(ప్రజాజ్యోతి):** మరిపెడ మండల శివారులో నిర్వహిస్తున్న మహిమాన్విత మాకుల జాతర సందర్భంగా భక్తుల రద్దీ అధికంగా ఉండటంతో పోలీస్ శాఖ విస్తృత భద్రతా చర్యలు చేపట్టింది. జాతరకు విచ్చేస్తున్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా



సక్రమంగా ఏర్పాట్లు నిర్వహిస్తున్నారు.మరిపెడ సర్కిల్ ఇన్స్పెక్టర్ పవన్ కుమార్,సబ్ ఇన్స్పెక్టర్ వీరభద్రరావు స్వయంగా జాతర ప్రాంగణాన్ని సందర్శించిభద్రతాఏర్పాట్లు,ట్రాఫిక్‌నియంత్రణచర్యలనుపర్యవేక్షిస్తున్నారు. ముఖ్యంగా వాహన రాకపోకలు సజావుగా సాగేందుకు ప్రత్యేక ట్రాఫిక్ మార్గాలను ఏర్పాటు చేయడంతో పాటు, రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో అదనపు సిబ్బందిని నియమించారు.భక్తుల సౌకర్యార్థం తాగునీరు, పారిశుధ్యం, లైటింగ్ వంటి మౌలిక సదుపాయాలపై కూడా ప్రత్యేక దృష్టి సారించారు. ఎటువంటి అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని భక్తులకు సూచించారు.జాతర ప్రశాంతంగా,విజయవంతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ అన్ని విధాలుగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని సీఐ పవన్ కుమార్ తెలిపారు.

# శేభాష్ నెల్లికుదురు పోలీస్

**నెల్లికుదురు, ఏప్రిల్ 13,(ప్రజా జ్యోతి):** ఎన్నో సంవత్సరాలుగా నెల్లికుదురు అంబెడ్కర్ కూడాలి వద్ద రోడ్డు మరమ్మతులకునోచుకోకుండా ప్రమాదలకు నిలయంగా మారిన రోడ్డు ను ఎస్సై చిర్ర రమేష్ బాబు చొరవతో గుంతలు పుడ్చారు. సోమవారం భద్రత పరిరక్షణలో పాటు ఆదర్శం గ్రామంలలో హెల్మెంట్ దరింపు అవగహన సదస్సులు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక క్షణం తీరిక లేకున్నా ఉన్న ఎస్సై



రమేష్ బాబు తొర్రూర్ మహబూబాబాద్ ప్రధాన రహదారి అంబేద్కర్ సెంటర్ వద్ద గుంతలు ఏర్పడి పాడై పోయిన ప్రమాధక రంగామారిన రోడ్డును ఎస్సై మధ్యాహ్నం మండే ఎండను లెక్క చేయకుండా స్వయంగా పారా పట్టి కంకరతో గుంతలు పుడ్చారు. ఈ ప్రధాన రహదారి పై గుంతల మూలంగా ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందో భయ పడుతున్న క్రమంలో వాహన దారులు గుంతలు పూడ్చడం మూలంగా ఊపిరి పీల్చుకున్నారు.ఎస్సై చొరవతో రహదారిని మరమ్మ తులు చేయిం చడం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, ఎస్సై రమేష్ బాబుకు కృతజ్ఞతలు తెలియ జేశారు.

# గ్రామ పంచాయతీ భవనంతో పాలన మరింత సౌకర్యవంతం

**లచ్యా తండా సర్పంచ్ గుగులోత్ సరోజ నరేందర్ నాయక్**

**మరిపెడ,ఏప్రిల్13(ప్రజాజ్యోతి):** మరిపెడ మండలం లచ్యా తండాలో నిర్మాణంలో ఉన్న నూతన గ్రామ పంచాయతీ భవనం గ్రామ పాలనను మరింత సౌకర్యవంతంగా మార్చనున్నట్లు సర్పంచ్ గుగులోత్ సరోజ నరేందర్ నాయక్ తెలిపారు. సోమవారం ఆమె భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. నూతన గ్రామ పంచాయతీ భవనం ద్వారా గ్రామ ప్రజలకు పరిపాలనా సేవలు వేగంగా,పారదర్శకంగా అందుబాటులోకి వస్తాయని అన్నారు. గ్రామ అభివృద్ధి కార్యక్రమాలు సమర్ధవంతంగా



అమలవుతాయని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు సకాలంలో ప్రజలకు చేరేలా ఈ భవనం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామస్థులకు అవసరమైన సేవలను ఒకేచోట అందించేందుకు ఈ భవనం కేంద్రంగా నిలుస్తుందని తెలిపారు. గ్రామ సభలు, సమావేశాలు నిర్వహించేందుకుసౌకర్యవంతమైనవేదిక ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాలు, కార్యదర్శి హారిక,గుగులోత్ వీరన్న, తండా వాసులు తదితరులు పాల్గొన్నారు.

# సమాజ సేవకు వినియోగిస్తే తండా అభివృద్ధికి దోహదం

**సేవే మా లక్ష్యం - సమాజమే మా బలం-రాజా యూత్ అసోసియేషన్ సేవా కార్యక్రమాలు ప్రశంసనీయం**

**యూత్ అసోసియేషన్ భరోసాగా నిలిచి సుమారు రూ.50,000 ఆర్థిక సహాయం**

**చిన్నారి భవిష్యత్తు కోసం సుకన్య సమృద్ధి యోజన పథకం కింద రూ.25,000 ఫిక్స్డ్ డిపాజిట్**

**మేధావులు,ఉద్యోగులు,వ్యాపారవేత్తలు సమాజ అభివృద్ధి కోసం ముందుకు రావాలి**



**కురవి,(ప్రజా జ్యోతి),ఏప్రిల్, 13 :** స్థానికంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న రాజా యూత్ అసోసియేషన్ సమాజ సేవలో ముందంజలో నిలుస్తూ ప్రజల ప్రశంసలు అందుకుంటోంది. అసోసియేషన్ సభ్యులు సమాజంలోని బలహీన వర్గాలకు అండగా నిలుస్తూ, అవసరమైనసమయంలోసహాయం అందిస్తున్నారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో ఒంటరి మహిళలు,వృద్ధులకు రేషన్ మరియు కిరాణా సరుకులు తెచ్చుకునేందుకు ప్రత్యేక ట్రాన్స్పోర్టేషన్ సదుపాయం కల్పించడం విశేషం. అదేవిధంగా ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సహాయం అందిస్తూ సేవాభావాన్ని చాటుతున్నారు. ఇస్లావత్ రవీందర్ అకాల మరణం అనంతరం వారి కుటుంబానికి రాజా యూత్ అసోసియేషన్ భరోసాగా నిలిచి సుమారు రూ.50,000 ఆర్థిక సహాయం అందించింది. అలాగే వారి 18 నెలల చిన్నారి భవిష్యత్తు కోసం సుకన్య సమృద్ధి యోజన పథకం కింద రూ.25,000 ఫిక్స్డ్ డిపాజిట్ చేయించడం అభినందనీయమైన చర్యగా నిలిచింది. ఇక బాధవత్ చరణ్ రోడ్డు ప్రమాదంలో మరణించిన సందర్భంలో, వారి కుటుంబానికి అండగా నిలిచి హాస్పిటల్ ఖర్చులను భరించడం ద్వారా అసోసియేషన్ మానవతా విలువలను చాటింది. ధార్మిక కార్యక్రమాల్లో భాగంగా మూడు సంవత్సరాలుగా నిలిచిపోయిన హనుమాన్ దేవాలయ పూజలను పునఃప్రారంభించి,ప్రతి మంగళవారం మరియు శనివారం పూజలు నిర్వహించేలా చర్యలు తీసుకుంది. పూజారి నియామకం ద్వారా ఆలయ సేవలను నిరంతరం కొనసాగిస్తోంది. కురవి సీరోలు ఉమ్మడి మండలం లోని రూప్ల తండాలో ఐక్యత పెంపొందించడం,యువతను సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయడం, సమాజంలో బాధ్యతాయుత భావన పెంచడం వంటి కార్యక్రమాలను కూడా అసోసియేషన్ విజయవంతంగా నిర్వహిస్తోంది. మరణించిన కుటుంబాలకు పరామర్శ, అవసరమైన చోట సహాయం,మార్గదర్శకత్వం అందించడం వంటి మానవతా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నాయి. అదేవిధంగా సామాజిక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ చట్టపరమైన విషయాల్లో సభ్యులకు సూచనలు అందిస్తున్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ...“మన తండాలో ఉన్న మేధావులు, ఉద్యోగులు,వ్యాపారవేత్తలు సమాజ అభివృద్ధి కోసం ముందుకు రావాలి. గవర్నమెంట్‌కు చెల్లించే పన్నుల్లో కొంత భాగాన్ని సమాజ సేవకు వినియోగిస్తే తండా అభివృద్ధికి దోహదం అవుతుంది. ప్రతి ఒక్కరు తమ పుట్టిన నెలలో అయినా కొంత మొత్తాన్ని సమాజ సేవకు కేటాయించాలి” అని సూచించారు. అసోసియేషన్ కార్యకలాపాల్లో 100 శాతం పారదర్శకత పాటిస్తామని, ప్రతి రూపాయికి పూర్తి లెక్క ఉంటుందని వారు హామీ ఇచ్చారు. “సేవే మా లక్ష్యం -- సమాజమే మా బలం” అనే నినాదంతో రాజా యూత్ అసోసియేషన్ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తోంది. ఈ కార్యక్రమం లో అసోసియేషన్ సభ్యులు : తేజవత్ సురేందర్,చీఫ్ అడ్వైసర్. బానోత్ కృష్ణ,చీఫ్ అడ్వైసర్. తేజవత్ జిత్తు,యూత్ ప్రెసిడెంట్. బానోత్ వరుణ్,వైస్ ప్రెసిడెంట్. బానోత్ విష్ణు,యూత్ కోఆర్డినేటర్. బానోత్ జితేంద్ర ప్రసాద్,జనరల్ సెక్రటరీ. ఇస్లావత్ వీరేందర్,జాయింట్ సెక్రటరీ. నవీన్,ఆర్గనైజింగ్ సెక్రటరీ. రమేష్ ఇస్లావత్,ట్రెజరర్. అడ్వైజర్స్: అజ్మీరా కృష్ణ, తేజవత్ నందు. ఇతరులు:ఇస్లావత్‌నరేష్,సోషల్‌మీడియా. ఇంచార్జ్. బానోత్ మనోహర్,బాధవత్ నరేష్,కల్చరల్ ఇంచార్జ్.లు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



# బాల వికాస సేవలు అభినందనీయం

**- సర్పంచ్ గుగ్గిళ్ళ వెంకటమ్మ వెంకన్న**



**మరిపెడ,ఏప్రిల్13(ప్రజాజ్యోతి):** మరిపెడ మండలం బురహాన్ పురం గ్రామంలో బాల వికాస సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సోమవారం సర్పంచ్ గుగ్గిళ్ళ వెంకటమ్మ వెంకన్న నిప్రారంభించారు. దుస్స ఉమా భర్త దుస్స శ్రీనివాస్ జ్ఞాపకార్థం ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాల వికాస సంస్థ సెంటర్ మేనేజర్ గంధసిరి ఉపేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వేసవి కాలంలో బాటసారులు,ప్రయాణికులు,గ్రామ ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలుఎంతోఉపయోగపడతాయని అన్నారు. పేద ప్రజలను దృష్టిలో పెట్టుకుని బాల వికాస సంస్థ ప్రతి సంవత్సరం ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజలు చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో సహా ఆర్డినేటర్ జజ్జూరి ఉపేంద్ర, గుగులోత్ కవిత,వార్డు సభ్యులు పోసాని జ్యోతి శ్రీను, అవిలయ్య,కొమురయ్య,వెంకన్న,గణేష్,వర్షిత్,రాకేష్,సైదులు,రామ్మూర్తి, లక్ష్మణ్,మహేష్,యూత్ సభ్యులు, గ్రామ పెద్దలు,గ్రూప్ లీడర్లు మరియు ఇతరులు పాల్గొన్నారు.

# టీబీ నిర్ధారణ శిబిరం

**- 40 నమూనాల సేకరణ**

**మరిపెడ,ఏప్రిల్13(ప్రజాజ్యోతి):** మరిపెడ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం టీబీ క్షయవ్యాధి నిర్ధారణ కోసం ప్రత్యేక శిబిరాన్ని నిర్వహించారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గుగులోతు రవి ఆ ద్ వ ర్య ం లో మండలంలోని వివిధ



గ్రామాల నుండి అనుమానిత లక్షణాలు ఉన్న వారిని గుర్తించి, సుమారు 40 స్ఫూటం కఫం నమూనాలను సేకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి మాట్లాడుతూ..సేకరించిన నమూనాలను తదుపరి పరీక్షల కోసం జిల్లా కేంద్రానికి పంపినట్లు తెలిపారు. పరీక్షల్లో టీబీ నిర్ధారణ అయిన రోగులకు ప్రభుత్వం తరపున 6 నెలల పాటు ఉచితంగా మందులు అందజేయడంతో పాటు, పోషకాహారం కోసం ఆర్థిక సహాయం కూడా అందుతుందని పేర్కొన్నారు. రెండు వారాలకు పైగా దగ్గు,సాయంత్రం వేళల్లో జ్వరం,ఆకలి తగ్గడం వంటి లక్షణాలు ఉన్నవారు వెంటనే సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ ఆచార్యులు, ల్యాబ్ టెక్నీషియన్ అనిత,హెల్త్ అసిస్టెంట్ నర్సయ్య,ఆశా కార్యకర్తలు మరియు ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# సీఐగా బాధ్యతలు స్వీకరించిన పవన్ కుమార్

**మరిపెడ,ఏప్రిల్ 13(ప్రజాజ్యోతి):** మహబూబాబాద్ జిల్లా మరిపెడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా ఎల్. పవన్ కుమార్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకు ముందు వరంగల్ టాస్క్ ఫోర్స్‌లో సీఐగా సేవలందించిన ఆయన, సాధారణ బదిలీపై మరిపెడకు వచ్చారు. ఇక్కడ విధులు నిర్వహించిన రాజకుమార్ గౌడ్ వరంగల్ ఐజీ కార్యాలయానికి బదిలీ అయ్యారు. బాధ్యతలు స్వీకరించిన



అనంతరం సీఐ పవన్ కుమార్ మాట్లాడుతూ.. ప్రాంతంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు సత్వర న్యాయం అందించేలా కృషి చేస్తానని తెలిపారు. పోలీసు వ్యవస్థకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది నూతన సీఐకి ఘన స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# విస్సంపల్లిలో జ్యోతిబాపూలే అంబేద్కర్‌ల విగ్రహావిష్కరణ

**పాల్గొన్న జస్టిస్ చంద్రకుమార్, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ**

**భరత్ భూషణ్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్**



**మహబూబాబాద్ ఏప్రిల్ 13 ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి**

ప్రతి ఒక్కరూ జ్యోతిబాపూలే అంబేద్కర్ల ఆశయ సాధన కోసం ప్రతి ఇల్లు నుండి మా వంతు కృషి అంటూ ఇచ్చి విగ్రహాల ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని జస్టిస్ చంద్రకుమార్ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ భరత్ భూషణ్ ఎమ్మెల్యే రామచంద్ర నాయక్ లు అన్నారు సోమవారం మహబూబాబాద్ జిల్లాలోని చిన్న గూడూరు మండలం ఇసంపల్లి గ్రామంలో జ్యోతిబాపూలే అంబేద్కర్ల విగ్రహాల ఆవిష్కరణకు అధ్యక్షత వహించిన మక్క అంజన్న గౌడ్ గ్రామం లోని యువత సన్మార్గంలో వెళ్లేందుకు ప్రతి ఒక్కరు చదువు పట్ల ఆసక్తి చూపిదంలో ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదురైతే గ్రామం నుండి ఉన్నత శిఖరాలకు ఎదిగిన వారందరం మన గ్రామం భారతదేశంలోనే కాదు ప్రపంచంలో మన ఊరు వారు ఉండాలని లక్ష్యంతో పనిచేస్తున్నామని డి ఈ కంచన పెల్లి ఉపేందర్ తెలిపారు. గ్రామానికి అతిథులుగా విచ్చేసిన వారందరూ ఇంత మంచి కార్యక్రమంలో పాల్గొన్నందుకు అందరూ సమానులే అని చెప్పడమే కాదు చేసి చూపించిన ఇసంపల్లి గ్రామాన్ని మేమెవ్వరం మరువబోమని వారు అన్నారు గ్రామస్తుల సూచన మేరకు వర్ధన్తులు జయంతులే కాదు ప్రతిరోజు విద్యార్థుల్లోకం వారు నడి ఆడిన జీవన విధానాన్ని ఆచరణలో విద్యార్థిలోకం పాటిస్తే ప్రతి ఒక్కరు దేశ కోసం సైతం ముందుంటామని వారన్నారు స్థానిక ఎమ్మెల్యే రామచంద్రనాయక్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయ సాధనలో ముందు ఉంటానని ప్రతి ఒక్కరు ఉండాల్సినటువంటి బాధ్యత అని అన్నారు అంతేకాకుండా జ్యోతిబాపూలే ప్రతి ఒక్కరూ చదువుకొని రాణించాలని అన్నారు జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర బాధ్యుడు లింగంపల్లి దయానంద్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువు వైపు మళ్ళినప్పుడే ప్రతి కుటుంబం ప్రతి వ్యక్తి ఆర్థికంగా ఉంటాడని అన్నారు అంతేకాకుండా చదువును ఆయుధంగా చేసుకున్నప్పుడే సన్మార్గంలో వెళ్తామని ఆయన సూచించారు మక్కా అంజన్న గౌడ్ మాట్లాడుతూ గ్రామం కోసం అన నిత్యం ఎన్నో కష్టనష్టాలను ఓర్చి ఇంతటి స్థాయికి వచ్చాము మన గ్రామానికి చెందిన యువత ఆర్థికంగా ఇబ్బందులు ఎదురైతే మేమున్నామని తెలియజేస్తున్నాను తప్పక దేశంలోనే కాదు ప్రపంచంలో మనం ఉందాం అని ఆయన కోరారు కార్యక్రమంలో సర్పంచ్ మానుపాటి కర్ణ కోలా జనార్ధన్ చాగంటి శ్రీనివాస్ రమేష్‌లు పాల్గొన్నారు.

**గిద్దె పాడిన పాటలకు జనం ఆనందం**

జన హృదయాలను పాటలతో ఉర్రూతలూగించే గిద్దె రాంనర్సయ్య స్టేజ్ పై వస్తే ప్రతి ఒక్కరు ఆనందోత్సాహాలతో ఆయన మాట పాట సపరేటు తెలంగాణ రాష్ట్రంలోనే కాదు తెలుగు రాష్ట్రాలే కాదు ప్రపంచంలో తెలుగు వాళ్ళు ఉన్న వారందరికీ సుపరిచితుడుగా ఆయన పాట తెలుగు వాడు ఉండకపోవచ్చు ఇటువంటి కళాకారుడి ఆటో వినడం కోసం జనం ఎన్ని గంటలైనా ఆయనను కదలనివ్వరు ఆయన తెలంగాణ ఉద్యమంలో ఎన్నో పాటలను స్వయంగా రాసి పాడిఆడడం ఆయన ప్రత్యేకత ఇటువంటి కళాకారునికి ప్రతి ఒక్కరూ అభినందనలు తెలుపడం ఆయన ప్రత్యేకత



# నిరంతర ప్రజాసేవలో అలుపెరుగని పోరాటం చేస్తున్న మంత్రి సీతక్క

**సీతక్క జోలికి వస్తే బిఆర్ఎస్ పార్టీని బొంద పెడుతాం**

**కొత్తగూడ మండలం సోషల్ మీడియా కోఆర్డినేటర్ సిరిగిరి సురేష్**



**కొత్తగూడ, ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి):** పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) గారిపై బిఆర్ఎస్ పార్టీ నాయకులు చేస్తున్న అసత్య ఆరోపణలను కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ సిరిగిరి సురేష్ తీవ్రంగా ఖండించారు. సోమవారం ఆయన కొత్తగూడలో మీడియాతో మాట్లాడుతూ, మంత్రి సీతక్క చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ప్రతిపక్షాలు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయని మండిపడ్డారు. "సీతక్క అంటే ఒక వ్యక్తి కాదు, అణగారిన వర్గాల ఆశ జ్యోతి. నియోజకవర్గంలో ఆమె చేపడుతున్న సంక్షేమ పథకాలు, పారదర్శకమైన పాలన చూసి బిఆర్ఎస్ నేతలకు ఓటమి భయం పట్టుకుంది. అందుకే సోషల్ మీడియా వేదికగా నిరాధారమైన, వ్యక్తిగత ఆరోపణలకు దిగుతున్నారు," అని సురేష్ విమర్శించారు. పారదర్శకతకు నిదర్శనం:ప్రభుత్వంలో ప్రతి పైసా ఖర్చు డిజిటల్ రూపంలో, పారదర్శకమైన టెండర్ల ప్రక్రియ ద్వారానే జరుగుతోందని ఆయన స్పష్టం చేశారు. "మచ్చ లేని మనిషిగా పేరున్న సీతక్క గారిపై అవినీతి ఆరోపణలు చేయడం సూర్యుడిపై ఉమ్మేయడమే. ప్రజాక్షేత్రంలో ప్రజలే ఆ పార్టీకి తగిన బుద్ధి చెబుతారు," అని ఆయన హెచ్చరించారు. చట్టపరమైన చర్యలు తప్పవు:ప్రభుత్వ ప్రతిష్ఠకు భంగం కలిగించేలా, మంత్రి గారి వ్యక్తిత్వాన్ని కించపరిచేలా పోస్టులు పెడుతున్న శక్తులపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సురేష్ హెచ్చరించారు. రాజకీయాల కోసం అభివృద్ధిని అడ్డుకోవద్దని, ఇప్పటికైనా బుద్ధి మార్చుకుని అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన హితవు పలికారు.

# మొక్కజొన్న పంట నష్టంపై వ్యవసాయ అధికారుల పరిశీలన



**బయ్యారం,,ఏప్రిల్ 13. ప్రజా జ్యోతిః** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కాచనపల్లి గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా సంభవించిన అగ్ని ప్రమాదంలో మొక్కజొన్న పంట దగ్ధమైన ఘటనపై మండల వ్యవసాయ అధికారి కే. రాజు ఆధ్వర్యంలో అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ పర్యటనలో గ్రామ సర్పంచ్ యాల రేవతి, వ్యవసాయ విస్తరణ అధికారి అఖిల్,గ్రామ రైతులు పాల్గొన్నారు. ఘటన స్థలాన్ని పరిశీలించిన అధికారులు,అగ్ని ప్రమాదం వల్ల సుమారు 6 ఎకరాల మేరకు మొక్కజొన్న పంట నష్టపోయినట్లు గుర్తించారు. ఈ ప్రమాదంలో పాయం శేఖర్,ముడిగ వజ్జయ్య,భూతం వెంకన్న,పాయం సారయ్య,కిన్నెర ఆదెమ్మ,వేప శ్రీను లకు చెందిన మొక్కజొన్న పంట దగ్ధమయ్యాయి. ఈ సందర్భంగా నష్టపోయిన రైతులను పరామర్శించి,వారికి ధైర్యం చెప్పారు. ప్రభుత్వం నుండి అందుబాటులో ఉన్న పరిహారం,ఇతర సహాయక చర్యలపై వారికి అవగాహన కల్పించారు. సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొని రైతులకు తగిన సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. వ్యవసాయ శాఖ రైతులకు ఇలాంటి ప్రమాదాల నివారణ కోసం విద్యుత్ లైన్ల సమీపంలో జాగ్రత్తలు పాటించాలని సూచించింది.




# రోడ్డు భద్రత వారోత్సవాల కార్యక్రమంలో పాల్గొన్నసర్పంచ్ శాంతి కిషన్ నాయక్

**,,బయ్యారం- -2 ఎస్సై మహబూబి**

**బయ్యారం ఏప్రిల్ 13 ప్రజా జ్యోతిః** మహబూబాబాద్ జిల్లా బయ్యారం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ గుగులోత్ శాంతి, కిషన్ నాయక్ అధ్యక్షతన ప్రజాపాలన -ప్రగతి నివేదిక కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పి శబరీష ఆదేశాల మేరకు బయ్యారం గ్రామపంచాయతీలో బయ్యారం ఎస్సై-2 మహబూబి మాట్లాడుతూ ప్రతిఒక్కరు హెల్మెట్ ధరించాలని, ఫోర్ వీల్ నడిపేవారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాధని, ప్రతి వెయికిల్ కి పొల్యూషన్, ఇన్సూరెన్స్, రోడ్ ట్యాక్స్ తప్పనిసరిగా ఉండాలని, లైసన్స్ లేనిదె వాహనాలు నడపరాధని, మైనర్లకు వాహనాలు ఇవ్వరాధనిపట్టుబడితే ఇచ్చిన యెడల తల్లి తండ్రులే బాధ్యత వహించాలని, పాదాచారులకు, సైకిల్ నడిపే వారికి దారి ఇవ్వాలని, ఎవరైనా ప్రమాద శాత్తు పడిపోయి స్పృహలో లేకపోతే సిపిఆర్ చేయాలని గ్రామపంచాయతీ నుండి 7 గురు సభ్యుల తో కమిటి ఏర్పాటు చేయడం జరిగింది ఒక అంగన్వాడీ టీచర్, ఒక ఆశా వర్కర్, యువత నుండి ముగ్గురు, ఒక రిటైర్డ్ టీచర్, ఒక మహిళా తో కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది పంచాయతీ పాలకవర్గం సభ్యులు గ్రామ ప్రజలతో ప్రమాణం



చేపించారు. ఈ కార్యక్రమంలో బయ్యారం ఉపసర్పంచ్ ఎనుగుల ఉమా రంజిత్, గ్రామ పంచాయతీ సెక్రటరి రాంబాబు, బయ్యారం మాజీ ఎంపీపీ గుగులోత్ కిషన్ నాయక్, వార్డు సభ్యులు, బందెల కలింగరెడ్డి, బానోత్ అజయ్, బానోత్ సునీత, బయ్యారం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంబాల ముసలయ్య, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి, తాటి జనార్ధన్, సూర్యనారాయణ, నందిపాటి బవాణి, రామగిరి వెంకటేశ్వర్లు,కాసం ఉప్పల్ రెడ్డి, కంచర్ల సురేష్, మధార్,ఆర్మీ సతీష్,బీరెడ్డి శ్రీనివాస్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.